# భారీ మెజార్టే లక్ష్యం..



కర్నాల్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకులు



నార్సింగి మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ సుజాతా మల్లేశంగౌడ్

చేగుంట, నవంబర్ 24 : దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కర్నాల్‌పల్లిలో బీఆర్‌ఎస్ యూత్ నాయకులు, రుక్మాపూర్‌లో సర్పంచ్ బస్కి స్వప్న అంజిరెడ్డి, ఎంపీటీసీ గాండ్ల లతనందం, చిన్నశివునూర్‌లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సర్పంచ్ కొటారి అశోక్, ఎంపీటీసీ మెతుకు శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి, కమ్మరి వెంకటి, రమేశ్ గౌడ్, నార్సింగిలో ఎంపీటీసీ ఆకుల సుజాత మల్లేశంగౌడ్‌తో పాటు పలువురు ఇంటింటా ప్రచారం చేశారు.



రుక్మాపూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ బస్కి స్వప్నా అంజిరెడ్డి, ఎంపీటీసీ గాండ్ల లతానందం



చిన్నశివునూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి,సర్పంచ్ కొటారి అశోక్,ఎంపీటీసీ మెతుకు శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి

# ముమ్మర ప్రచారం..



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి ప్రచారంలో పాల్గొన్న చైర్మన్ రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్

తూప్రాన్, నవంబర్ 24 : ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో బీఆర్‌ఎస్ పాలన కొన సాగుతున్నదని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు మద్దతుగా శుక్రవారం తూప్రాన్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన, చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ నాయకులు కమ్మరి శ్రీధర్ చారి, శ్రీకాంత్ చారి, నాని వెంకట్, సాయి తదితరులు పాల్గొన్నారు.



పడాలపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్

# ముదిరాజ్‌ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్**



దండుపల్లిలో మాట్లాడుతున్న కొట్టాల యాదగిరి ముదిరాజ్

మనోహరాబాద్, నవంబర్ 24 : ముదిరాజ్‌ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏనాడూ ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ఆలోచించలేదన్నారు. కానీ సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. చెరువులపై హక్కులు కల్పించడంతో పాటు ఉచితంగా చేప పిల్లలు, చేపలు విక్రయించేందుకు మార్కెట్‌యార్డులు, కోల్డ్ స్టోరేజ్‌లు కట్టించారన్నారు. సంవత్సరానికి వంద కోట్లు మత్స్య శాఖ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, సర్పంచ్ నాగభూషణం, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు, బీఆర్‌ఎస్ కూచారం గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నరేశ్ ముదిరాజ్, నాయకులు పంజా భిక్షపతి ముదిరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి పీటీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, బీఆర్‌ఎస్ శ్రేణులు

# అఖండ మెజార్టీని కట్టబెట్టాలి

మనోహరాబాద్, నవంబర్ 24 : నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణను అగ్రగ్రామిగా నిలిపిన సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గం నుంచి అఖండ మెజార్టీతో గెలిపించుకొని మన సత్తా చాటాలని మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి పీటీ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ర్యాలీగా ప్రతి గడపకూ వెళ్తు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, హామీలను వివరించారు. 60 ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్ నేతలను మన నిధులు, నీళ్లను మళ్లించి మోసం చేశారని గుర్తు తెచ్చారు. సీఎం కేసీఆర్ హయాంలోనే పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు మన్నె ధర్మేందర్, మహేందర్‌గౌడ్, రైతుబంధు గ్రామ కో-ఆర్డినేటర్ నాగిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, రమేశ్, నరేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జన్మదిన వేడుకలు

రేగోడ్, నవంబర్ 24 : మండల కేంద్రంలోని తెలంగాణలో మొదటి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధి గాంచిన మఠం రేగోడ్‌లో కలదు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మఠాన్ని పూలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం, డోలా రోహణం, పల్లకీసేవ, హారతి, అన్నదానం, భజన, ఉత్సవమూర్తులకు అభిషేకం చేసి తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ప్రతి ఏడాది నిర్వహిస్తామని ఆలయ పూజారి శివకుమార్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, భజన భక్తజన బృందం పాల్గొన్నారు.



భజన చేస్తున్న భక్త జన బృందం